



నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 03, ఏప్రిల్ 2024

పేజీలు: 04




# కారు ఖాళీ.. | కాంగ్రెస్ కంచుకోటగా పాలకుర్తి




## ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

## ఝాన్సీరెడ్డి చల్లని చూపు పేదలకు కొండంత భరోసా..

నేటిఫోకస్ నూస్,ప్రతినిధి,తొర్రూరు,ఏప్రిల్2 :

ఏదో ఆలోచన.. ఇంకేదో చేయాలని తపన.. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలనే అత్తా కోడళ్ల ఆరాటం. నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు వారు పడే తపన అంతా ఇంతాకాదు.వారిని అత్తా కోడళ్లు అనేకంటే తల్లి కూతుళ్లు అనడమే సబబుగా అనిపిస్తోంది. ఒకరు ఎమ్మెల్యే అయితే మరొకరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, అన్ని తెలిసిన అనుభాగ్యురాలు. యుద్ధరంగం లో అర్జునికి కృష్ణుడు రథసారధిగా వెనుకుండి కార్యోను ఖున్ని చేసినట్లు పార్టీ పగ్గాలు చేతపట్టి ఆచీతూచి అడుగు లేస్తున్నారు ఝాన్సీరెడ్డి. ఇప్పటికే పాలకుర్తి నియోజక వర్గాన్నిపలు మార్లు చుట్టేశారు. మిగతా 2లో..



# వీళ్లను ఆపేదెవరు?

## రంగాపూర్‌లో విచ్చలవిడిగా చెరువు మట్టి తోడేస్తుండ్రు

- రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇటుక బట్టీలకు నల్లమట్టి తరలింపు
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు?

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 2:

ఇటుక బట్టి వ్యాపారులు ప్రధాన చెరువులపై తమ ఇష్టానుసారంగా దళారులతో కొమ్ముకాస్తూ రాత్రి పగలు అనే తేడా లేకుండా నల్ల మట్టిని తోడేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కాసుల వర్షం కురిపించుకుంటూ నల్ల మట్టిని తరలిస్తున్నారు. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపురంలో ఉన్న ప్రధాన చెరువు నుండి చెరువులో ఉన్న నల్లమట్టి తోడేస్తూన్న వైనం.. గత వారం రోజుల నుండి నల్ల మట్టిని తరలిస్తున్న విషయంపై సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సమాచారం తెలిపిన ఫలితం లేదని గ్రామస్తులు అంటున్నారు. మిగతా 2లో..











# కారు ఖాళీ.. కాంగ్రెస్ కంచుకోటగా పాలకుర్తి

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా రంజక వథకాలు.. అందరికి అందేల శ్రమిస్తున్నారు. వారు నిత్యం ప్రజాబాహుళ్యంలో తిరుగుతూ...అందరి కష్టాలు తెలుసుకుంటూ అక్కున చేర్చుకుంటున్నారు.వీరి పనితీరును, కాంగ్రెస్ పార్టీ జనరంజక పథకాలకు ఆకర్షితుల్కై వేలాది మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. తొర్రూర్,పాలకుర్తి,దేవరుప్పల,కొడకండ్ల పెద్దవంగర, రాయపర్తి, తదితర మండాల పరిధిలోని ఆయా గ్రామలకు చెందిన టీఆర్ఎస్ పార్టీకు చెందిన మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, చైర్మన్‌లు, వైస్‌చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీగ్రామాల అధ్యక్ష, కార్య దర్శులు, కార్యకర్తలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, తీర్థంలా వచ్చి మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జి హనుమాండ్ల ర%ఝ%ష్నీ రెడ సాధ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. రోజు వందలాది మంది, ఇప్పటివరకు వేలాది మంది బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ వచ్చే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని కండువలు కప్పుకుంటున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఇప్పటి వరకు దాదాపుగా పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగైనట్లని చెప్పవచ్చు.ఏ ఊరికి పోయిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ హనుమాండ్ల ర%ఝ%ష్నీరెడ్డి పనితీరుపై చర్చించుకోవడం జరుగుతోంది. మరికొద్ది రోజుల్లో ఇక పాలకుర్తి నియోజకవర్గం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారింది.అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలే తప్పా ఏఇతర పార్టీల జెండాలను కనిపించడంలేదు. అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి కష్టాసుఖాలను తెలుసుకొని హనుమాండ్ల ర%ఝ%ష్నీరెడ్డి కలుపుకొని పోతున్నారు.మరొ పక్కా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీబలోపేతాన్ని చూసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం.



# వీళ్లను ఆపేదేవరు?

(మొదటిపేజీ తరువాయి..)

చెరువులో నుండి నల్ల మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై దళారులు ఆడింది ఆట పాడిందే పాట అన్న చందంగా మారుతున్నరంటున్నరు. చెరువులో మట్టి తీస్తున్నప్పుడు సంబంధిత అధికారులు వెళ్తున్నారు, తూతూ మంత్రంగా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నల్ల మట్టిని తరలిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్న దళారి వ్యాపారులు సంబంధిత అధికారులకు మాముళ్ళు అందిస్తుండడం వల్ల దళారులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా ఉందని విమర్శిస్తు న్నారు. మంగళవారం మధ్యాహ్నం బహిరంగంగా జెసిపిలు, టాక్టర్ లు పెట్టి విచ్చలవిడిగా నల్ల మట్టిని ఇటికబట్టిలకు తరలిస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం ఏంటనీ గ్రామస్తులు పలు ఆరోపణలు చేస్తున్నారు.

## వీళ్ళను ఆపేది ఎవరు?

కొంత మంది అధికార అండదండలు మాకు ఉన్నాయని చెప్పుకుంటూ....తమ ఇష్టానుసారంగా చెరువులో ఉన్న నల్లమట్టిని సొంత వ్యాపారం చేస్తూ ఇటుకబట్టీల కోసం తరలిస్తున్నారని ఆరోపానలు వినిపిస్తున్నాయి. ఇకముందు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో నుండి నల్ల మట్టిని తరలిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ రమేష్ హెచ్చరించాడు. మంగళవారం రంగాపురం ప్రధాన చెరువులో నుండి నల్ల మట్టినిని జెసిపి ల సహాయంతో ట్రాక్టర్లు పెట్టి విచ్చలవిడిగా చెరువులో ఉన్న నల్ల మట్టిని తరలిస్తున్న విషయం ను సంబంధిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈకి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. జరుగుతున్న పనులను ఆపివేసి 8 ట్రాక్టర్ల ను ఒక జెసిపి నెంబర్లను తీసుకెళ్లడం ఎందుకోసం నల్ల మట్టిని తరలిస్తున్నారు అన్న విషయంపై పూర్తిస్థాయిలో సమాచారం తెలుపాలన్నారు. పంట పొలాలకు వాడకుండా ఇటుక బట్టీలకు నల్ల మట్టిని తరలిస్తే వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం తప్పదని హెచ్చరించాడు. ఇంకోసారి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించాడు. కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.






# పంట నష్టపరిహారం చెల్లించాలి

## నల్లగొండ ఎమ్మెల్సీ, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు

**నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 02 :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని, కలెక్టర్ కార్యాలయం నందు రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి గారికి. నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి, జిల్లా బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీందర్ కుమార్ నాయక్, నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.యస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, కలిసి సాగు నీరు లేక ఎండి పోయిన పంట పొలాలకు రైతులకు నష్టపరిహారం పంటకు మద్దతు ధర క్వింటాలకు 500 రూపాయలు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తరుపున రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ నేతలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాస్ట్యూమ్ డిజైనర్ దాసి సుదర్శన్ మృతి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 02:** దాసి సుదర్శన్ గా ప్రసిద్ధులైన శ్రీ సుదర్శన్ సోమవారం నాడు మధ్యాహ్నం గుండెపోటుతో పరమపదించారని చెప్పడానికి చింతిస్తున్నాం. మిర్యాలగూడలో ప్రముఖ ఆర్టిస్ట్ గా, సాహితీవేత్తగా సురపరిచితులైన సుదర్శన్ నాగార్జునసాగర్ జూనియర్ కాలేజ్ లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తూ, ఎంతోమంది విద్యార్థులను కళల వైపు, సాహిత్యం వైపు మళ్లించి మంచి నిష్ణాతులను చేశారు. ఆర్టిస్టుగా, సాహితీవేత్తగానే కాకుండానే ఆయన జర్నలిస్టుగా కూడా వివిధ పత్రిక ల్లో వ్యాసాలు, వార్తలు రాస్తూ ప్రజ్ఞ పాటవాలను నిరంతరం ప్రకటిస్తుండేవారు. ఆయన విదయ వివిధ ప్రజ్ఞ పాటలతో సినిమా రంగాన్ని కూడా ఆయన సులపరిచితులే. ప్రముఖ దర్శకులు కళాకారులు బి. నర్సింగరావు తీసిన అనేక సినిమాలకు ఆయన కళాదర్శకుడిగా కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేశారు. నర్సింగరావు తీసిన దాసి సినిమాకు అందుకున్న ఐదు జాతీయ అవార్డులలో సుదర్శన్ కి కాస్ట్యూమ్ డిజైనర్ గా జాతీయ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత జాతి అవార్డులు జూరీలు ఆయన సభ్యులుగా నియమితులయ్యారు. ఇలా అనేక రంగాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సుదర్శన్ తన 72 ఏటా తనువు చాలించారు. ఆయన అభిమానులకు శిష్యులకి మిగతా సాయిచి మిత్రులందరికీ తట్టుకోలేనితన సేవల్ని అందించారు. ఆయన గురుత్వంలో అనేకమంది శిష్యులను తీర్చు దిద్దరు.



# పాత బస్టాండ్ పునః ప్రారంభానికి చర్యలు చేపట్టిన అధికారులు

**హర్షం వ్యక్తం చేసిన సతీష్ యాదవ్.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి పాత బస్టాండ్ పునః ప్రారంభానికి అధికారులు చర్యలు చేపట్టినట్లు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం రాజా రామేశ్వర రావు పాత బస్టాండుకు స్థలం కేటాయించి బస్టాండ్ ఏర్పాటు చేయగా గత కొన్ని సంవత్సరాలుగా అట్టి స్థలాన్ని గత పాలకులు వ్యాపారాలకు లీజుకు ఇవ్వడంతో అఖిలపక్ష ఐక్యవేదిక తరపున పునః ప్రారంభించాలని పోరాటాలు చేసినట్లు ఆయన తెలిపారు. అఖిలపక్ష ఐక్యవేదిక పోరాట ఫలితానికి ప్రస్తుత ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు స్పందించి పాత బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చైనా బజార్ ను తొలగించాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. అఖిలపక్ష ఐక్యవేదిక తరపున పోరాడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గంధం నాగరాజు గోపాల్ వైశాలి హోటల్ ప్రభాకర్ రెడ్డి రాములు భాష శివకుమార్ గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ :ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ ( జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి) :** మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి వారి పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనలను ఏకం చేసి రాజాధికారం పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. దొరలు భూస్వాములను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాలను సమకూర్చుకొని అణగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడని గుర్తు చేశారు. దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. భారతదేశ చరిత్రలోనే కాక తెలంగాణ ప్రాంతంలో దళిత బహుజన రాజ్యాధికారం సాధించవచ్చు అని మొట్టమొదటిసారిగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాచరిక వ్యవస్థ నీడలు జమీందారులు జాగీర్దారుల అరాచకాలను ఎదుర్కోవడానికి కత్తి పట్టిన వీరుడు ఆయనేనన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు సురేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్ వరప్రసాద్ గౌడ్ కృపానందం గౌడ్ నాగరాజుగౌడ్ భగవంతుడు నరేందర్ గౌడ్ రామన్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ సతీష్ యాదవ్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బాంధవుడు.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ ( జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి) :** బహుజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆయన చిత్రపటానికి గౌడ సంఘం నేతలతో పాటు వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి వారి పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనలను ఏకం చేసి రాజాధికారం పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. దొరలు భూస్వాములను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాలను సమకూర్చుకొని అణగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడని గుర్తు చేశారు. దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. భారతదేశ




చరిత్రలోనే కాక తెలంగాణ ప్రాంతంలో దళిత బహుజన రాజ్యాధికారం సాధించవచ్చు అని మొట్టమొదటిసారిగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాచరిక వ్యవస్థ నీడలు జమీందారులు జాగీర్దారుల అరాచకాలను ఎదుర్కోవడానికి కత్తి పట్టిన వీరుడు ఆయనేనన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు సురేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్ వరప్రసాద్ గౌడ్ కృపానందం గౌడ్ నాగరాజుగౌడ్ భగవంతుడు నరేందర్ గౌడ్ రామన్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ సతీష్ యాదవ్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ పరశురాం పాల్గొన్నారు.

## దేవరకొండ వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం ఏప్రిల్ 02:** ఎర్రుపాలెం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు, వారి మృతదేహానికి వివిధ పార్టీకి చెందిన నాయకులు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను ,టిఆర్ఎస్ మండల నాయకులు కోట లోకేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేకల రమేష్, కలకోట ఎంపీటీసీ కనకారావు, కాంగ్రెస్ నాయకులు



దేవరకొండ చిరంజీవి, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా విద్యార్థుల బట్టలు త్వరగా కుట్టించాలి

**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వయం సహాయక సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే అంశంపై అన్ని మండలాల ఏపీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు స్వయం సహాయక సంఘాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటివరకు



228 మంది (ఎస్ హెచ్ జీ సభ్యులని) గుర్తించామని అధికారులు చెప్పగా.. మొత్తం 1.32 లక్షల జతలు కుట్టాలి కాబట్టి వేగంగా పని పూర్తి చేయడానికి 500 మందిని గుర్తించాలని ఆదేశించారు. బట్ట వచ్చిన వెంటనే వేగంగా పని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సమావేశంలో ఇంచార్జి డీఆర్డీవో నాగేంద్ర, అదనపు డీఆర్డీవో భీమయ్య, డీపీఎం అరుణ, అన్ని మండలాల ఏపిఎం లు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఘన స్వాగతం



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి కుంట రాజు :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావుకు స్వాగతం పలికిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ... మంగళవారం ఇల్లెందులో మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు కు స్వాగతం పలికిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్. అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ శాసనసభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ,మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ ,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచ్ రావుల మమతా జగదీష్ రెడ్డి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 02:** స్థానిక మండలం హరిపిరాల గ్రామ మాజీ సర్పంచ్ రావుల మమతా జగదీశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ లో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రావుల మమత జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన ఝూన్సీ రెడ్డి , ఎల్లవేళలా వారి వెంట ఉండి పనిచేస్తానని, వారి ఆదేశాలనుసారం నిరంతరం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని మమతారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. నన్ను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమా%శీ%డ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# శాంతి నిలయంలో తూము ప్రకాశ్ రావు జన్మదిన వేడుకలు





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 02:** బోనకల్ మండల కేంద్రంలోని శాంతి నిలయంలోని మానసీక వికలాంగుల వద్ద సీపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశ్ రావు మనవడు తూము ప్రకాశ్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసీక వికలాంగులతో కేక్ కట్ చేయించి వేడుకలను చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ మాట్లాడుతూ..పుట్టుకతో బుద్ధిమాంద్యంతో పుట్టి ఎదుగుదలలేని అభం శుభం తెలియని ఆ పిల్లలే మానసీక వికలాంగులని, ప్రస్తుత పరిస్థితులలో వారిని ఇంట్లో అన్నం పెట్టే తల్లిదండ్రులే విసుక్కుంటారన్నారు. అలాంటి వారిని అక్కున చేర్చుకొని, శాంతి నిలయాన్ని స్థాపించి, గత 25 ఏళ్లుగా మానసీక వికలాంగులకు కొండంత అండగా నిలుస్తూ సేవలందిస్తున్న సిస్టర్ అల్ఫీని అభినందించారు. సమాజంలో తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించే సదృశ్యంతో ప్రకాశ్ జన్మదిన వేడుకలను శాంతి నిలయంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, యంగల గిరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ దగ్ధంపై లోతైన విచారణ చేయిస్తాం

**ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తాం**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి) :** పెబ్బేరు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ అగ్నికి ఆహుతి కావడం పట్ల లోతైన విచారణ చేయిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. దగ్ధమైన మార్కెట్ యార్డును ఆయన మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాంలో కోట్ల విలువ చేసే ధాన్యంతో పాటు గన్నీ బ్యాగులున్నాయని గోదాములో ఎక్కడా షార్ట్ సర్క్యూట్ కు అవకాశం లేకపోయినా మంటలు చెలరేగడంపై పెబ్బేరు ప్రజలు అనుమానాలు లేవనెత్తుకున్నారని ఎ ారి అనుమానాలను నివృత్తి చేసేలా విచారణ చేయిస్తామన్నారు. ఇందులో భాగంగానే సంఘటన స్థలం నుంచి సంబంధిత మాంత్రితో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఇతర ఉన్నతాధికారులకు ఫోన్ లో మాట్లాడి సమగ్ర విచారణ చేయాలని కోరారు. ఇదిలా ఉండగా ఈనెల చివరి వరకు బకాయి పడిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అప్పజెప్పాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ఇద్దరు రైస్ మిల్ నిర్వాహకులు కుట్రపూరితంగానే యార్డుకు ఇప్పంటించారని పెబ్బేరులో ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఎమ్మెల్యే పర్యటన సమయంలో కూడా పేర్లు బయటికి వెల్లడించకపోయినా నిజానిజాలు తేల్చాలని ఎమ్మెల్యేకు పలువురు చెప్పడం గమనార్హం. ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యిందో కావాలని చేశారో తేలాలంటే నిష్పాక్షికంగా విచారణ చేస్తే అసలు విషయం బయటికి వచ్చే అవకాశం ఉంది.





# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**బిజెపి కాంగ్రెస్ కు ఓటు వేస్తే మల్కాజ్ గిరి అభివృద్ధి జరగదు**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలకు అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశన్ని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధ్యక్షతన జరిగింది. మల్కాజిగిరి పార్లమెంటులో బీఆర్ఎస్ గెలుపు అవశ్యకతను కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వివరించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల కోసం పోరాటం చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రకటించారు. పార్లమెంటులో రాగిడి లక్ష్మా రెడ్డి, అసెంబ్లీలో తాను కొట్లాడుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి పార్లమెంటు అభివృద్ధి జరుగాలంటే తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మల్కాజిగిరి ప్రజలను గాలికి వదిలేయడం



ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, కర్రే లావణ్య, బల్వంత్ రెడ్డి, మక్కల నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ యాదవ్, సయ్యద్ ఇజాజ్ బాయ్, గడ్డం నర్సింగ్ రావు, ఇర్ఫాన్ బాయ్, రాజేశ్వరి, మేకల హరినాథ్, రాజు యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్, చారి, బాలరాజ్, నాతరి కుమార్, లలిత, సంతోషి, అనురాధ, శశికళ, రోజా, ఉమక్క, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుద్దేటి నరసయ్య ఉరివేసుకొని మృతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 02:** మండల పరిధిలోని గుర్తూరు గ్రామానికి చెందిన గుద్దేటి నరసయ్య సోమవారం ఓ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తొర్రూర్ పట్టణ ఎస్సై కే జగదీష్ కథనం మేరకు మృతుడు గుద్దేటి నరసయ్య తండ్రి సోమలింగం (41) గత కొంతకాలంగా గొర్రెల వ్యాపారం చేస్తూ నష్టపోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ త్రాగుడుకు బానిసై ఎ పని చేయకుండా తిరుగుతూ సోమవారం రాత్రి ఇంట్లో నుండి బయటకు వెళ్లి జీవితంపై విరక్తితో చనిపోతున్నానని కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా మృతుడి కుటుంబ సభ్యులు రాత్రంతా వెతికి నప్పటికీ ఆచూకీ దొరకలేదు. మంగళవారం గుర్తూరు శివారు రోడ్ వెంబడి చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినాడని మృతుడి భార్య గుద్దేటి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ ఐ కే జగదీష్ తెలిపారు

